# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 35 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 9 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :35 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 9 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ..
## రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

- పధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రతిపాదన
- 2027 గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- రాష్ట్రంలో వర్షాభావం, వ్యవసాయ సంక్షోభంపై ప్రధానికి వివరణ
- విశాఖ మెట్రో, అమరావతి ఓఆర్ఆర్‌కు సహకారం కోరిన సీఎం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై ప్రధానితో చర్చించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కష్టాలు తీరతాయని,

- మిగతా 2లో

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ..
## రూ.22.6 లక్షల కోట్లు సమీకరించాం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- గ్లోబల్ ఇన్వెస్టర్లను సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- జూన్ 2024 నుంచి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్న సీఎం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారుతున్నామన్న చంద్రబాబు
- రాష్ట్రంలో 7.1 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దశకు ఏపీ మారుతోందని, ప్రపంచ పెట్టుబడిదారులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆయన గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు.**

పెన్ పవర్ డెస్క్:గురువారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి చంద్రబాబు ఈ సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల రూపంలో పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 7.1 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సాంకేతికత ఆధారిత పాలనతో వ్యాపార అనుమతులు, ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ఏపీని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నామని అన్నారు."వేగం, విస్తరణ, స్థిరత్వం చోదకాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వాములు కండి. రాష్ట్ర ప్రగతిలో పాలుపంచుకోండి" అని ప్రపంచ వ్యాపార నాయకులను, పెట్టుబడిదారులను చంద్రబాబు కోరారు. విశాఖ సదస్సు ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**చంద్రబాబు పూర్తి ప్రసంగం ఇదిగో..**

వేదికను అలంకరించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ పియూష్ గోయల్ గారికి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (జ××) ప్రతినిధులకు, దేశ విదేశాల నుంచి విచ్చేసిన పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు, మిత్రులకు, మీడియా ప్రతినిధులకు అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు.

- మిగతా 2లో



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు
## రద్దు చేయాలి..
## సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

- మిగతా 2లో



## ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..
## బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

- ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి
- తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోర్స్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం
- ఘటనలో 33 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన వైనం
- ఈ ఏడాదిలో ఇదే అతి పెద్ద సింగిల్ అటాక్
- ప్రతీకారం తీర్చుకుంటామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ హెచ్చరిక

- మిగతా 2లో

## బీసీలే మా వెన్నెముక.. వారి రిజర్వేషన్లలో రాజీ లేదు

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్న లోకేశ్
- నేడు సుప్రీంకోర్టు నుంచి కీలక తీర్పును ఆశిస్తున్నామని వ్యాఖ్య
- స్థానిక ఎన్నికల తర్వాతే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు

- మిగతా 2లో

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు

- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే

- మిగతా 2లో




## క్యాన్సర్ మందుల ధరలకు కేంద్రం కళ్లెం..
## 70 శాతం వరకు తగ్గే ఛాన్స్

పెన్ పవర్ డెస్క్:క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ పరిధిలో లేని అన్ని

- మిగతా 2లో

# ఈనెల 16న విశాఖలో వైసీపీ
# 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యమన్న వైసీపీ
- బీసీలను చంద్రబాబు మోసం చేస్తున్నారని ఆరోపణ
- ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఉత్తరాంధ్రలోని బీసీ వర్గాల గొంతుకను బలంగా వినిపించేందుకు వైసీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పార్టీకి చెందిన

- మిగతా 2లో



## ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ సినీ నటుడు నానా పటేకర్ (75) గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు గోవాలోని తన నివాసంలో అపస్మారక స్థితిలో

- మిగతా 2లో




## అది ఫేక్ ఫొటో.. నమ్మొద్దు

పెన్ పవర్ డెస్క్: సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ ఫొటో అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ అభిమానులు కొందరు తన ఫొటోను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొంటూ సినీనటుడు ఎన్టీఆర్‌కు చెందిన

- మిగతా 2లో



## సాహిత్యంలో నోబెల్ ప్రైజ్
## కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు విశిష్ట పురస్కారం

- 2026 సాహిత్య నోబెల్ పురస్కారం కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు ప్రకటన
- సరికొత్త సాహిత్య ప్రక్రియలను సృష్టించినందుకు ఈ గౌరవం
- సంప్రదాయ శైలికి ఆధునికతను జోడించడంలో ఆమెది ప్రత్యేక పంథా
- కవిత్వం, అనువాదం, శాస్త్రీయ పాండిత్యాన్ని మిళితం చేసిన రచయిత్రి
- డిసెంబర్ 10న 12 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల బహుమతి ప్రదానం

- మిగతా 2లో

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా




# దసరా రద్దీకి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**విశాఖపట్నం నుంచి 420 వరకు ప్రత్యేక సర్వీసులు**

**విశాఖ దక్షిణం పెన్ పవర్ అక్టోబర్ 08** :దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం నుంచి వివిధ ప్రాంతాలకు సుమారు 420 ప్రత్యేక బ స్సులను నడపనున్నట్లు రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు లు అక్టోబర్ 9వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వివిధ రూట్ల లో నడుస్తాయని వెల్లడించారు.దసరా సందర్భంగా ముఖ్యంగా విజయవాడ, రాజమహేంద్రవరం, హైదరాబాద్, అమలాపురం ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్రలోని పలాస, టె క్కలి, శ్రీకాకుళం, పార్వతీపురం, పాలకొండ, సాలూరు, విజయనగరం తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు.అదేవిధంగా విజయనగరం జోన్ పరిధి లోని ఆరు జిల్లాల్లో ప్రయాణికుల రద్దీని బట్టి 1,100కు పైగా బస్సులను నడిపేందుకు ఏర్పా ట్లు చేస్తున్నట్లు రీజినల్ మేనేజర్ తెలిపారు. విశాఖపట్నం కేంద్రంగా ఈ ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తీసుకురానున్నారు.

దసరా పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాల్లో అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి రవాణా సౌకర్యా న్ని మెరుగుపరుస్తామని బి. అప్పలనాయుడు తెలిపారు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ చార్జీ లనే వసూలు చేస్తామని స్పష్టం చేశారు.

# మద్యం షాపులకు లక్కీ డ్రా

- 47 మందికి లైసెన్సులు
- 202 మంది దరఖాస్తుదారులు.
- ప్రభుత్వానికి రూ.17.65 కోట్ల ఆదాయం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 08** :విశాఖపట్నం జిల్లాలో 47 మద్యం దుకాణాలకు గురువారం లాటరీ (డ్రా) నిర్వహించారు. జా యింట్ కలెక్టర్ విద్యాధరి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ డ్రాలో ఎంపికైన అభ్యర్థులకు ఎక్సై జ్ సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్ ప్రొవిజనల్ లైసెన్సులు జారీ చేశారు.జిల్లాలో మొత్తం 159 మద్యం దుకాణాలు ఉండగా, వాటిలో 145 ఓపెన్ కేటగిరీ, 14 గీత కులాలకు కేటాయించా రు. వీటిలో 93 ఓపెన్ కేటగిరీ, 14 గీత కులాల దుకాణాలకు ఇప్పటికే రెన్యూవల్ పూర్తయింది. మొత్తం 107 దుకాణాల ద్వారా రెన్యూవల్ ఫీజు గా రూ.35.05 కోట్లు, మొదటి విడత లైసెన్స్ ఫీజుగా రూ.23.07 కోట్లు, పర్మిట్ రూమ్ ఫీజుగా రూ.2.67 కోట్లు, ప్రాసెసింగ్ ఫీజుగా రూ.5.35 లక్షలు కలిపి ప్రభుత్వానికి రూ.60.85 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది.ఇదిలా ఉండగా, ఎక్సైజ్ శాఖ 52 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయగా, 47 దుకాణాలకు నాలుగు కంటే ఎక్కు వ దరఖాస్తులు వచ్చాయి. ఈ 47 దుకాణాలకు 202 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు ఫీజు ద్వారా రూ.6.06 కోట్లు, ప్రాసెసింగ్ ఫీజుగా రూ.2.02 లక్షలు, మొదటి విడత లైసెన్స్ ఫీజు గా రూ.10.42 కోట్లు, పర్మిట్ రూమ్ ఫీజుగా రూ.1.15 కోట్లు కలిపి ప్రభుత్వానికి మొత్తం రూ.17.65 కోట్ల ఆదాయం సమకూరింది.

లాటరీలో ఎంపికైన అభ్యర్థులు జీవీఎంసీ పరి ధిలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తమకు కేటాయించిన ప్రాంతంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. జీవీఎంసీ పరిధిలో 40 దుకాణాలు, భీమిలి రూరల్‌లో ఒకటి, ఆనందపురం మండ లంలో నాలుగు, పద్మనాభం మండలంలో రెండు దుకాణాలు ఏర్పాటు కానున్నాయి.నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన దుకాణాల కు ప్రభుత్వం గడువు పొడిగించింది. ఈ దుకా ణాలకు అక్టోబర్ 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అనంతరం 10వ తేదీన లాటరీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

డ్రా కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, ఆనందపురం డిపో మేనేజర్ రాజశేఖర్‌తో పాటు సీఐలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్చినాయుడు లోవలో 942 టిడ్కో ఇళ్లకు తాళాలు




**మౌలిక వసతులు కల్పించిన అనంతరం లబ్ధిదారులకు అప్పగింత**

**పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు**

**ములగాడ, పెన్ పవర్, అక్టోబర్ 08:**విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని అచ్చినాయుడు లోవలో నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తాళాల పంపిణీ కార్యక్రమం శని వారం జరిగింది. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఎ-1 నుంచి ఎ-25, సి-12 బ్లాకులకు చెందిన సుమారు 942 మంది లబ్ధి దారులకు తాళాలు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా గణబాబు మాట్లాడుతూ, టిడ్కో కాల నీలో లబ్ధిదారులకు విద్యుత్, తాగునీరు, రహ దారులు తదితర మౌలిక వసతులను కల్పిం చిన అనంతరం ఇళ్లను అప్పగిస్తున్నట్లు తెలిపా రు. గతంలో కాలనీలో మౌలిక వసతుల కొరతతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొ న్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

కాలనీ అవసరాల కోసం ప్రత్యేకంగా 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గాజువాక లైన్ నుంచి రిజర్వాయర్లు, పైప్‌లైన్ల ద్వారా తా గునీటి సౌకర్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు.

కాలనీకి అనుసంధానంగా రహదారి నిర్మాణా నికి రూ.13 కోట్లు మంజూరు చేయించినట్లు గణబాబు తెలిపారు. రోడ్డు పనులు త్వరలో పూర్తవుతాయని, అనంతరం ఆర్టీసీ బస్సు సౌక ర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావ డానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే దిశగా చర్యలు ఉంటాయని పేర్కొ న్నారు.కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాలు, 1 నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేషన్ డిపో, పోలీస్ ఔట్‌పోస్ట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా మని ఎమ్మెల్యే తెలిపారు.టిడ్కో ఇళ్లు షీర్‌వాల్ టెక్నాలజీతో నిర్మించిన దృఢమైన కాంక్రీట్ నిర్మాణాలని, లబ్ధిదారులు ఇళ్లలో అంతర్గత మార్పులు చేసే సమయంలో గోడలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిడ్కో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# స్పెషల్ టెట్‌కు పటిష్ట ఏర్పాట్లు



**6 కేంద్రాల్లో 5,624 మంది అభ్యర్థులు..**

**అక్టోబర్ 11 నుంచి 15 వరకు పరీక్షలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 08 :** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ స్పెషల్ టెట్ పరీక్షలను ప్రశాంతంగా, పా రదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో స్పెషల్ టెట్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు.అక్టోబర్ 11 నుంచి 15వ తేదీ వరకు కం ప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు నిర్వ హించనున్నట్లు జేసీ తెలిపారు. జిల్లాలో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 5,6 24 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకాను న్నారని వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. కేంద్రాల పరిసరాల్లో తగినంత మంది సిబ్బందిని నియమించి, బీఎన్ఎస్ సెక్షన్ 163 అమలుతో పాటు శాంతిభద్రతలకు ఎలాం టి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభ్యర్థులకు రవాణా ఇబ్బం దులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం తో పాటు పరీక్ష అనంతరం తిరిగి వెళ్లేందుకు అవసరమైన మేరకు బస్సు సర్వీసులు ఏర్పా టు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించా రు. పరీక్షలు జరిగే అన్ని రోజుల్లో పరీక్షా సమ యాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.అభ్యర్థుల కోసం మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, తాగునీరు, పారిశు ధ్య సదుపాయాలు కల్పించాలని జీవీఎంసీ అధికారులను జేసీ ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు అవసరమైన సమా చారం, మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా స్థాయిలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీఈఓ ప్రేమ్‌కుమార్, ఆర్ఐఓ మురళీధర్, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం




- **లుగసరిపుట్టు రోడ్డు పనుల్లో నాణ్యత లోపం.**
- **గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మణుగూరు బాబుజీ**

**పాడేరు పెన్ పవర్ పెదబయలు:అక్టోబర్ 08:**పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీ పరిధిలోని కిముడుపల్లి గ్రామ పంచాయతీ నుండి లుగసరిపుట్టు గ్రామం వరకు జరుగుతున డ్ల్యుబిఎం బీటీ రోడ్డు పనులు పూర్తిగా నాణ్యత లేకుండా చేస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మణుగూరు బాబుజీ డిమాండ్ చేశారు. గురువారం ఆయన లుగసరిపుట్టు గ్రామంలో గ్రామస్తులతో కలి సిబీటీ రోడ్ పనులను పరిశీలించి, నాణ్యతా లోపాలపై గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల పర్యవేక్షణ కరువైందనీ గిరిజన సంక్షేమ శాఖ (ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్) నిధుల నుంచి సుమారు 5 కిలోమీటర్ల మేర జరుగుతున్న ఈ రోడ్డు పనులను కనీసం ఒక్క అధికారి కూడా పర్యవేక్షణ లేకుండా చేయడం ఏమిటని నిలదీశారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీసం కాంట్రాక్టర్ గానీ, సంబంధిత సూపర్వైజర్ గానీ, లేదా వర్కింగ్ ఇన్స్పెక్టర్ గానీ ఉండి పనులు చేయాల్సి ఉంటే దానికి బిన్నంగా పనులు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మట్టి వర్క్ పనులు కూడా సరిగా చేయకుండా, రోడ్డుకు ఇరువైపులా కనీసం 2 మీటర్ల మేర బెర్మ్ (రక్షణ కట్ట) వేయకుండానే నిబంధనలకు విరుద్ధంగా బూడిద (డస్ట్) పోస్తున్నారని ఆరోపించారు. మరికొన్ని చోట్ల కనీసం డస్ట్ కూడా వేయకుండానే పెద్ద మెట్టలు (మెటల్స్) వేసేస్తున్నారని, డస్ట్ వేసిన చోట కూడా కనీసం రోలింగ్ చేయకుండానే మెట్టలు వేస్తూ నాణ్యతను పూర్తిగా గాలికొదిలేశారని ధ్వజమెత్తారు.

**5 పంచాయతీలకు ప్రధాన కూడలి..**

**పర్యాటకానికి ఆధారం**

ఈ రోడ్డు కేవలం లుగసరిపుట్టు గ్రామానికే కాకుండా గిన్నెలకోట, బొంగరం, లింగేటి, కుంతుర్ల, గుల్లెలు, గోమంగి, కిముడుపల్లి వంటి సుమారు 5 నుండి 6 పంచాయతీల ప్రజలకు జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి వెళ్ళడానికి అత్యంత ప్రధానమైన కూడలి అని గుర్తుచేశారు. అంతేకాకుండా, ఈ రోడ్డు పనులు నాణ్యతగా పూర్తయితే ప్రసిద్ధ తారాబు జలపాతాలకు వెళ్ళడానికి పర్యాటకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన రోడ్డును కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం నాసిరకంగా నిర్మించడం దారుణమన్నారు.

కావున, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ఐటీడీఏ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని డిమాండ్ చేశారు. అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించి, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ఈ రోడ్డును నిర్మించేలా చూడాలని, లేనిపక్షంలో గిరిజన ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజన సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు ముంచంగి లక్ష్మీనాయుడు, కోటి బాబు, వి అప్పలరాజు, మణుగూరు సత్యం, బోండా నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు లో రోడ్ విస్తరణ కు నీలి నీడలే...?

**ముందుకు సాగని పనులు... నోటీసుల వరకే పరిమితా...?**



**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 08:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో దశాబ్దాల పాటు ప్రజానీకం ఎదురుచూస్తున్న రోడ్ విస్తరణ అభివృద్ధి పనుల కళా... కళా గానే మిగిలిపోయేటట్లు ప్రస్తుతం కనబడుతుంది నంటే అవుననే సమాధానంగా రాక తప్పడం లేదు... జిల్లా కేంద్రం ఏర్పడ్డప్పటి నుండి అధికార యంత్రాంగం రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని కంకణం కట్టుకొన్న మాట వాస్తవమే.... కాని ఆచరణకు వచ్చేసరికి అవరోధాలు ఎక్కువై పోయిశీది... అది ఇప్పటి వరకు వెంటాడు తూనే ఉంది. గతంలో హైకోర్టు కూడా 8వారాలు లోగా రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని స్పష్టంమైన ఆదేశాలు జారీ చేయడంతో ప్రస్తుత జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగం తో రోడ్లకు ఇరువైపుల ఉన్న బడ్డీలు తొలగించారు. హడావిడి చేస్తే అందరూ అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని ఆశించారు. కాని ఆశయాలకు అనుగుణంగా మాత్రం జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం చొరవ చూపాక పోగా ఎక్కడ వేసినా గొంగళి అక్కడే అనే చందంగా.. రోడ్ విస్తరణ పనులు అక్కడికక్కడే అర్థాంతంగా నిలిచి పొగ... హడావిడి చల్లబడింది అక్రమార్కులు రోడ్కి ఇరువైపుల మళ్ళీ బడ్డీలు, చిన్న చిన్న దుకాణాలు రాత్రికి రాత్రే వేసినా పరిస్థితి నెలకొంది. పాడేరు జిల్లా కేంద్రంలో గల పాడేరు రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరుతూ స్వయాన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తో పాటు వైసీపీ నేతలు రోడ్ పైకి వచ్చి వరుసగా మూడు రోజుల పాటు ఆందోళన చేశారు.. దీంతో గిరిజనులంతా బాగానే మన ఎమ్మెల్యే స్పందిస్తున్నారని అంత భావించారు. కాని అది ఎంతో కాలం నిలబడలేదు.. ఏ కారణమైన కావచ్చు కానీ నోరు మెదపకపోవడం పై సర్వత్రా విమర్శలు గుప్పించిన పరిస్థితి. అంతే కాదు అది నుండి కూటమి నేతలే రోడ్ విస్తరణ పనులు చెయ్యనివ్వకుండా అధికారులపై ఒత్తిడి పెంచుకొచ్చారు. ఇదిలావుండగా కొంతమంది రాజకీయ నేతలు గిరిజనేతరులకు కొమ్ము కాస్తూ వచ్చారు. గిరిజనేతరుల స్వప్రయోజనం కోసం ఈ నేతలే సమీదులుగా తయారయ్యారు అనడంలో సందేహమే లేదు. జిల్లా కేంద్రం ఏర్పడ్డప్పటి నుండి 22 మండలాల నుండి వివిధ సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగనికి వినతులు ఇచ్చేందుకు సుదూర ప్రాంతాల నుండి వాహనాలతో రాక పోకలు చెయ్యడం తో జిల్లా కేంద్రంలో ట్రాపిక్ సమస్య అధికమై కనీసం అత్యవసర సేవలను కూడా దారివ్వని పరిస్థితి.. అంతేకాదు జిల్లా ఉన్నత స్థాయి అధికార్లు సైతం ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన సందర్భాలు లేకపోలేదు... అయినా అధికార యంత్రాంగనికి చీమ కుట్టినట్లు కూడా లేదాంటే ఏమనుకోవాలో అర్థం కాని పరిస్థితి. కాగా గత నెల క్రితం మళ్ళీ రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయాలని దుకాణ దారులు, ఇల్ల దారులకు నోటీసులు కూడా వారం రోజుల్లో కాలి చేయాలని జారీ చేశారు. కాగా ఇప్పటికే రెండు నెలలు గడిచిన మాట వరుసకు కూడా హడావిడి లేదు... అంటే నోటీసుల వరకే పరిమితా..? లేదా ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు సాగుతారో లేదో వేచిఉండాల్సి ఉంది మరి....

## భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం -సేవ్ డెమోక్రసీ




- **పార్వతీపురం మండలం హెడ్ క్వార్టర్స్ లో బ్లాక్ డే**
- **నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకర్**

**పార్వతీపురం మన్యం పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 8:** పార్వతీపురం నియోజకవర్గం పార్వతీపురం మండల పరిధిలో పార్వతీపురం హెడ్ క్వార్టర్స్ బైపాస్ రోడ్ లో గల పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల కార్యకర్తలతో సేవ్ డెమోక్రసీ

ఓట్ చోరీపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయటం సమంజసం కాదని హెచ్చరిస్తూ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు దేశంలో బిజెపి చేస్తున్న అరాచకాలను అక్రమాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ మద్దతు పలుకుతోందని తక్షణమే కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చల ప్రసాద్, బడే బాలకృష్ణ, బడే మన్మధరావు, పూడి గణేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడి నారాయణరావు, ప్రయోగాల రామయ్య, మేధారి చంటి, పాండ్రంగి గంగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత జాగ్రత్తతోనే క్షయ ముక్త్ భారత్ సాధ్యశీ

- **టిడిపి పాడేరు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి**




**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 08:**క్షయ (టీబీ) అనేది కేవలం వైద్యపరమైన సవాలు మాత్రమే కాదని కుటుంబాలు, సమాజంపై ప్రభావం చూపే సామాజిక ఆర్థిక సవాలు వంటిదనివ్యక్తిగత జాగ్రత్తతోనే క్షయ ముక్త్ భారత్ సాధ్యశీ తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి , మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. క్షయ నియంత్రణలో ఇప్పటివరకు ఘనమైన పురోగతి సాధించినప్పటికీ ఇంకా ప్రాణాంతక వ్యాధి కొనసాగుతూనే ఉందన్నారు. క్షయ ముక్త్ భారత్ కేవలం వ్యక్తిగత జాగ్రత్తతోనూ , అవగాహనతో మెలగడం ద్వారానేసాధ్యమవు తుందన్నారు. పాడేరులో వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమనీకి గిడ్డి ఈశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె అధికార లాంఛనాలతో ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజల్లోక్షయ వ్యాధి పై దాని చికిత్సపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చికిత్స వరకే పరిమితం కాకుండా వ్యాధిని ముందుగా గుర్తించడం, నివారణకు సామాజిక భాగస్వామ్యాన్ని కూడగట్టడం వంటివి చేయాలని సూచించారు. టీబీ సీల్ విక్రయంలో ప్రజలు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కావాలని అన్నారు . ఈ కార్యక్రమనికి అల్లూరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రియాజ్ బెగ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపర్ ఇండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, డిప్యూటీ సూపర్ ఇండెంట్ డాక్టర్ ఎర్రయ్య, జిల్లా క్షయ నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కిరణ్, మాజీ ఎంపీపీ టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్ర విజయ రాణి , పాడేరు పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ , ఇతర నాయకులు, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ లైజన్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



**కనీస వేతనం రూ 26000 చెల్లించాలని**

**అక్టోబర్ 23 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ఐటిడిఏ పిఓ కు సమ్మె నోటీసు**

**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 08:**అల్లూరి జిల్లా వ్యాప్తంగా 11 మండలంలోని పని చేస్తున్న కాఫీ లైజన్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలనీ, వారికి

కనీస వేతనం రూ 26000 చెల్లించాలని లేదంటే అక్టోబర్ 23 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ కు సమ్మె నోటీసు ను సి ఐ టి యు అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి.సుందర్ రావు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాడేరు ఐటీడీఏ పరిధిలోని 11 మండలాల్లో 2000 సంవత్సరం నుంచి 156 మంది కాఫీ లైజన్ వర్కర్స్‌గా పనిచేస్తున్నారని ,ఐటీడీఏ కాఫీ ప్రాజెక్టు అభివృద్ధిలో కాఫీ లైజన్ వర్కర్స్ కీలకంగా పనిచేస్తున్నప్పటికీ, కాఫీ లైజన్ వర్కర్స్ కార్మికులకు ప్రస్తుతం నెలకు కేవలం రూ.15,000/- వేతనం మాత్రమే చెల్లించడం అన్యాయమని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ఈ వేతనం కార్మికుల కుటుంబాల కనీస అవసరాలను తీర్చడానికి కూడా సరిపోవడం లేదని అన్నారు.కాఫీ లైజన్ వర్కర్స్‌కు రూ.26,000/- కనీస వేతనం చెల్లించాలని, కార్మికులకు ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే ప్రమాద బీమా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో కార్మికుడు మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.అలాగే ప్రతి లైజన్ వర్కర్‌కు విధి నిర్వహణ కోసం నెలకు 10 లీటర్ల పెట్రోల్ అందించాలని, విధి నిర్వహణకు అవసరమైన స్టేషనరీ ఖర్చులను ఐటీడీఏ భరించాలని, రైతుల డేటా నమోదు కోసం ఒక్కో రైతుకు అయ్యే రూ.15/- ఖర్చును ఐటీడీఏ చెల్లించాలని డిమాండ్ చేశారు.కాఫీ లైజన్ వర్కర్స్ అందరికీ జీవిత బీమా, ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని కోరారు.

కార్మికుల సమస్యలను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు ఇప్పటికైనా స్పందించి కాఫీ లైజన్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఈనెల (అక్టోబర్) 23వ తేదీ నుంచి కాఫీ లైజన్ వర్కర్స్ నిరవధిక సమ్మెకు వెళ్లనున్నారని పీఓ కు సమ్మె నోటీస్ కూడా అందజేశామన్నారు సమ్మె ప్రారంభానికి ముందే పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కాఫీ లైజన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి, సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆయన కోరారు.కాఫీ లైజన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీను, కార్యదర్శి, ఉప అధ్యక్షులు బి. సింహాచలం, బి. శ్రీను, కె.వాషు ఎస్. మల్లేష్, ఎస్. నాగేశ్వరావు,ఆల్.వెంకట్ తదితరులు పాల్గొన్నారు..

## క్షయ రహిత సమాజ సాధన దిశగా 'జోష్' టీమ్స్ నిబద్ధతతో పనిచేయాలి



**అల్లూరి జిల్లాను క్షయ నివారణ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదం**

**జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ పిలుపు.**

**పాడేరు పెన్ పవర్ : అక్టోబర్ 08:**అల్లూరి సీతారామరాజు జిల్లా క్షయ (టీబీ) వ్యాధి రహిత సమాజ సాధన కోసం జిల్లా యంత్రాంగం, యువత సమన్వయంతో వినూత్నంగా కృషి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా తిరుమాని శ్రీపూజ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం, కుమ్మరి పుట్టు పాడేరులోని శంకరన్ సమావేశ మందిరంలో జాతీయ ఆరోగ్య మిషన్ ౘ జిల్లా క్షయ నివారణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "క్షయ-ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా 'జోష్ టీమ్' ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా నమోదువుతున్న టీబీ కేసుల్లో ప్రతి నాలుగు కేసులలో ఒకటి భారతదేశంలోనే నమోదవుతుండటం గమనార్హమని పేర్కొన్నారు. ఆకలి, పోషకాహార లోపం, దారిద్ర్యం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గడం ఈ వ్యాధి సంక్రమణకు ప్రధాన కారణాలని వివరించారు. బ్యాక్టీరియా వల్ల వ్యాపించే ఈ వ్యాధిపై గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువతను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన 'జోష్ టీమ్స్' క్షేత్రస్థాయిలో టీబీ లక్షణాలను ముందస్తుగా గుర్తించి, బాధితులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా చూడటంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ క్షయ వ్యాధి (టీబీ) పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి, బాధితులకు మెరుగైన పోషకాహారాన్ని అందించడం ద్వారా మాత్రమే క్షయ ముక్త భారత్‌ను సాధించగలమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరోధక, ప్రత్యేక సేవలకు ఉపయోగమని, నిక్షయ్ పోషణ్ యోజన అవగాహన సదస్సు నిర్వహించడం,

సమాజంలో ప్రతీ ఒక్కరిని భాగస్వాములను చేస్తూ టీబీ వ్యాధిపై చైతన్యం తీసుకరావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. టీబీ బాధితులకు ఎటువంటిభయాందోళనలకు గురికాకుండా, వైద్యుల సలహాల మేరకు క్రమం తప్పకుండా 6 నెలల పాటు పూర్తి స్థాయిలో మందులు వాడాలని సూచించడం, నాణ్యమైన వైద్యాన్ని అందించడంతో పాటు, బాధితులు వేగవంతంగా కోలుకోనేవిదంగా విటమిన్లు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు వంటి బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సిన ప్రాముఖ్యతను రోగికి చూచించి వివరించాలన్నారు. అనంతరం సెల్ఫీ ఫోటో స్టాండ్ ప్రారంభించి, టి బి నివారణ కు సంబందించిన సమావేశంలో పాల్గొన్న వారి అందరితో టి బి అధికారిడాక్టర్ కిరణ్ కుమార్ ప్లేడ్జి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపిసిఎస్ చైర్మన్ డాప్పోడి వెంకట రమణ, మాజీ ఏంపిపి బొర్ర. విజయరాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రియాజ్ బైగ్ , జిల్లా క్షయ, కుష్ట ౘ ఎయిడ్స్ నివారణాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిఇఒ ఎన్. భానుమూర్తి రాజు, జిజి హెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎరయ్య, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ గౌతమి, వివిధ శాఖల జిల్లా అధికారులు వైద్య విభాగానికి చెందిన సిబ్బంది, ఆశ వర్కు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సంస్థ పేరుతో సిబ్బంది తొలగింపు దారుణం

- **గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసిన వారినే కొనసాగించాలి**
- **వైసీపీ నేతలు బొబ్బిలి లక్ష్మణ్ డిమాండ్**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:** గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్యం ద్వారా నియమించబడిన ఆరోగ్య సహాయకులు, పారిశుధ్య సిబ్బంది, సహాయకులను ప్రైవేటు సంస్థకు అప్పగించి విధుల నుంచి తొలగించడం దారుణమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బి.లక్ష్మణ్, ఆ పార్టీ జిల్లా కోశాధికారి కుందరి రామకృష్ణ ఆరోపించారు.ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి గిరిజనులను మోసం చేయడం కూటమి ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గతంలో ఈ ఉద్యోగాల కోసం కొంతమంది అభ్యర్థుల నుంచి డబ్బులు కూడా వసూలు చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.సుమారు రెండు నెలల క్రితం పాఠశాల యాజమాన్యం ద్వారా ఆరోగ్య సహాయకులు, పారిశుధ్య సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నారని, అయితే వారు విధుల్లో చేరే సమయంలో ఎలాంటి నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేటు సంస్థ పేరుతో వారిని విధుల నుంచి తొలగించి, వారి స్థానాల్లో ఇతరులను నియమించడం వల్ల ఇంతకాలం పనిచేసిన సిబ్బంది తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 48 రోజులపాటు విధులు నిర్వహించిన ఆరోగ్య సహాయకులు, పారిశుధ్య సిబ్బందికి న్యాయం చేయాలని, అధికారులు వెంటనే స్పందించి గతంలో పనిచేసిన వారినే అదే స్థానాల్లో కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం ద్వారా వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.ఈ సమస్యపై అధికారులు తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో నష్టపోయిన గిరిజన సిబ్బందితో కలిసి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వైసీపీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అరుణ్, అంజి, రాంబాబు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగవరంలో టీడీపీలోభారీగా చేరికలు...!



**ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది పార్టీలో చేరిక**

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 8:** మండలంలోని చీడిపాలెం పంచాయతీ సింగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. రిటైర్డ్ వీ.డి.వో జనుమూరు చంద్రశేఖర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు కలిపి సుమారు 100 మంది టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామమూర్తి, రాజేంపాలెం మాజీసర్పంచ్ పీటా సింహాచలం, మాజీ మార్కెటింగ్ చైర్మన్ దుశ్చరి చిట్టిబాబు,లోత భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు స్వాగతం పలుకుతున్న ఉప్పా ప్రధాన రహదారి.

- **గత ఐదేలుగా మరమ్మతులు నోచుకొని. కోట్నాపల్లి నుండి. ఉప్ప ప్రధాన రహదారి**



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 8 :**అల్లూరి సీతారామ రాజు జిల్లా హుకుంపేట మండలం లోని సంతారి ఉప్ప

ప్రధాన రహదారి గుంతలు మయం గత ఐదేళ్లుగా ఇదే పరిస్థితి ఏర్పడింది. నిత్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, నిత్యం వేలమంది ప్రయాణాలు సాగిస్తుంటారు. ఇదే ప్రధాన రహదారి పెద్ద గరువు, జంక్షన్ నుంచి ఉప్పు వరకు 32 కిలోమీటర్లు ఉంది. ఇదే రహదారి హుకుంపేట మండలం లోని బూర్జ, గత్తుం,పట్టాం, మత్స్య పురం,ఓడ్డ,రాప, ,బి. బొడ్డ పుట్టు,సంతారి, కోట్నా పల్లి పంచాయతీ లు ఉన్నాయి మొన్న కురిసిన వర్షాలకు పూర్తిగా రోడ్డు ధ్వంసం అయింది. దీంతో ఆ రహదారిలో కొన్ని రోజులు బస్సు కూడా ఆపేశారు దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది గురయ్యారు. అలాగే ఇదే రహదారి మీదుగా అనంతగిరి మండలం పినకోట, పెద్దకోట, వాలసి,తదితర పంచాయతీ లు ఉన్నాయి. సుమారు 30వేలు పైబడి జనాభ కలిగి ఉన్నారు. రోడ్ అంత పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణానికి తీవ్ర ఆటంకంగా మారింది. గతంలో ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం పట్టించుకోలేదు. స్పందనకు ఫిర్యాదు చేసిన స్పందన కరువు. ఇప్పటి ప్రభుత్వమైన స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## అంతాడలో తీవ్ర విషాదఛాయలు

**యాక్సిడెంట్ సంఘటనతో యువకుడు, అనారోగ్యంతో మహిళ మృతి..**



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 8:**ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్ కారణంగా యువకుడు, అనారోగ్యంతో మహిళ , ఒకే రోజు మృతి చెందడంతో అంతాడాలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. కొయ్యూరు మండలం అంతాడ గ్రామానికి చెందిన ఉల్లి చినబాబు ఈనెల 3న గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్ లో ఏర్పడిన గుంతలో అదే గ్రామానికి చెందిన సాలెబువెంకటరమణ తో కలిసి పడిపోవడంతో తలతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు, కుటుంబ సభ్యులు 108 తో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి ఉల్లి చినబాబు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాలిబు వెంకటరమణ ప్రస్తుతం విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతున్నారు.అలాగే అంతాడ గ్రామానికి చెందిన ముర్ల నాగమణి గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో పాటు జ్వరంతో బాధపడుతూ ఆమె కూడా బుధవారం రాత్రి స్వగ్రామంలోనే మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఒకే గ్రామానికి చెందిన యువకుడు, మహిళ ఒకేరోజు మృత్యువాత పడటంతో గ్రామమంతా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# టిడిపి అగ్ర నాయకులు ఐక్యతగా ఉన్నా సరే... దిగువ స్థాయి నాయకులు ఐక్యత నిల్ ...!





- స్థానిక ఎన్నికల్లో కూటమి నాయకులైన సమిష్టిగా పనిచేస్తారా?
- అయోమయ స్థితిలో మూడు పార్టీల కార్యకర్తలు...!

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 8:** చింత సచ్చిన పులుపు సావదేమో అనే సామెత కొయ్యూరు మండల టిడిపి క్యాడర్ కు పూర్తిగా వర్తిస్తుందేమో! పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంటు స్థానాలు గత మూడు పర్యాయాలుగా తెలుగుదేశం పార్టీ చతికిల పడిన సంఘటన అందరికీ తెలిసిందే. 2014, 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినప్పటికీ కొయ్యూరు, చింతపల్లి, జీకే వీధి, జి మాడుగుల, పాడేరు మండలాల్లో తమ ఉనికి పూర్తిస్థాయిలో సాగించలేక పోతుందని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఏజెన్సీలో వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పై అభిమానమె, లేక తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్య సఖ్యత లేకపోవడం కారణం తెలియదు కానీ ఆశించిన స్థాయిలో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్లలేక చతికిల పడుతుంది. పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం క్యాడర్ ని అందరిని ఒకే తాటిపై తీసుకొచ్చి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ అధిష్టానం అనేక చర్యలు చేపట్టినప్పటికీ ఇక్కడ మాత్రం ఎటువంటి మార్పు రావడంలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఉన్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని మార్చాలని పలువురు నాయకులు ప్రయత్నాలు చేసినప్పటికీ అధిష్టానం గిడ్డి ఈశ్వరి వైపై మగ్గుచూపి ఆమెనే ఇన్చార్జిగా కొనసాగిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇప్పటికైనా నియోజవర్గంలో ఉన్న సీనియర్ నాయకులు మిగతా క్యాడర్ అంతా సమిష్టిగా కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించి తమ వైపు మలుచుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించినప్పటికీ ఇక్కడ మాత్రం ఆచరణలో అలసత్వం ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఉంది. ఇటీవల పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం వి వి ప్రసాద్, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కి కిల్లు రమేష్ నాయుడు, టిడిపి కార్యదర్శి బోర్రా నాగరాజు, సీనియర్ నాయకులతో కొయ్యూరులో కార్యకర్తలు నాయకులతో భారీ ఎత్తున సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇకపై సీనియర్ నేతలు అంతా విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి ఒకే తాటిపై ఉంటామని ఇప్పటివరకు జరిగింది మర్చిపోయి ఇప్పటినుండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కానీ ఆ సమావేశం సారాంశం మూన్నాళ్ళ ముచ్చటగా కొయ్యూరు మండలంలో తయారయింది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు వర్గీయులు ఒకచోట సమావేశం ఏర్పాటు చేస్తే మండల టిడిపి అధ్యక్షుడు కాకూరు చంద్రరావు మరోచోట సమావేశాలు కార్యకర్తలతో నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. దీంతో నాయకులు ప్రసంగాలు సమావేశాల్లోనే మాత్రమే ఉంటున్నాయని దిగువ స్థాయి కేడర్ను ఒకే గొడుగు కింద కు తీసుకొచ్చేందుకు మాత్రం ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడంతోనే ఇలాంటి సమావేశాలు ఎవరికి వారు యమునా తీరుగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కూటమి నాయకులైన సమిష్టిగా పని చేస్తారా?**

రానున్న స్థానిక ఎన్నికల్లో అధికార కూటమి నాయకులందరూ సఖ్యతగా ఉంటూ ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో అభ్యర్థులను గెలిపిస్తారా అనే అనుమానాలు పలువురులో వ్యక్తం అవుతుంది. మండలంలో ఏ పంచాయితీలో ఏ పార్టీ నుండి సర్పంచులు, ఎంపిటిసి సెగ్మెంట్లో కూడా ఏ ఏ పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేస్తారో? పోటీ చేసిన అభ్యర్థులకు ఇతర పార్టీల నాయకులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తారా? అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కూటమి పార్టీలో ఉన్న టిడిపి బిజెపి జనసేన నాయకులు ఒక తాటిపైకి వచ్చి కష్టించి పని చేస్తే ఫలితం సాధించవచ్చు అని మరికొందర నాయకులు కార్యకర్తలు భావిస్తున్నారు. అసలు కొయ్యూరు మండలంలో స్థానిక ఎన్నికల్లో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే!

## రీ సర్వే పూర్తయిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

- 2027 మార్చి నాటికి ప్రతి గ్రామంలో సర్వే పూర్తి చేస్తాం: తహశీల్దార్ అన్నాజీరావు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం గూడెంపాతవీధి గ్రామంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రీ సర్వే పూర్తయిన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. గూడెంకొత్తవీధి తహశీల్దార్ హెచ్.అన్నాజీరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ అన్నాజీరావు మాట్లాడుతూ 2027 మార్చి నాటికి మండలంలోని ప్రతి గ్రామంలో భూ సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యంగా రెవెన్యూ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. రైతులకు భూమిపై హక్కులను మరింత పటిష్టం చేయడంతో పాటు భూ వివాదాలను తగ్గించేందుకు 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండలరావు, నాగమణి, బలరాం, వెంకటరమణ, పీసా కమిటీ మండల కార్యదర్శి మాదిరి చంటిబాబు, కోశాధికారి లకే రామచంద్రుడు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలమజ్జి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగళపాలెంలో చెత్త నిర్వహణపై అవగాహన

తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:** దేవరపల్లి పంచాయతీ పరిధిలోని మంగళపాలెం వీధిలో తడి, పొడి చెత్త నిర్వహణ, చెత్త సేకరణ, సమాచార వ్యవస్థ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్‌పై గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (పంచాయతీరాజ్) ఎంవీ రవికాంత్, దేవరపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి స్వామినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి వద్ద ఉత్పత్తయ్యే తడి, పొడి చెత్తను వేర్వేరుగా విభజించి సంబంధిత చెత్త బుట్టల్లో వేయాలని ప్రజలకు సూచించారు.చెత్తను బిన్--బ్యాగ్‌ల ద్వారా పారిశుధ్య కార్మికులకు అందించి, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా సమాచార వ్యవస్థ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించి, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన సూచనలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం ద్వారా చెత్త నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి స్వామినాయుడు, పారిశుధ్య సిబ్బంది, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.ం

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- పాడేరు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది డిమాండ్




**పాడేరు, పెన్ పవర్, అక్టోబర్ 8:** పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ విధానంలో కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరుతూ ఉద్యోగులు నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి తమను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న సేవా ధార మల్లేశ్వరి మరియు స్టాఫ్ నర్సులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ విధానంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయాల్సి వస్తోందని తెలిపారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరారు.రెగ్యులర్ ప్రక్రియ ఆలస్యమైతే తమకు 100 శాతం గ్రాట్యుటీ ప్రయోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ అనుకోని పరిస్థితుల్లో మృతి చెందితే వారి కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ విధానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని వారు కోరారు.

## భీమా ప్రసాద్ సేవలు చిరస్మరణీయం



**కూర్మన్న పాలెం :పెన్ పవర్,అక్టోబర్ 08** మహా విశాఖ నగర పాలక సంస్థ 86వ వార్డు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు రాళ్లపల్లి భీమా ప్రసాద్ అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు సంస్కరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 86 వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు హాజరై భీమా ప్రసాద్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ.86వ వార్డు మాతృశ్రీ నగర్ కాలనీ అభివృద్ధిలో భీమా ప్రసాద్ నిరంతరం కృషి చేశారని, కాలనీ ఏర్పాటు అయినప్పటినుండి కాలనీ వాసుల శ్రేయస్సు కొరకు ఎంతగానో కష్టపడ్డారని , బీమా ప్రసాద్ సేవలో మంచితనం చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కితాబు నిచ్చారు . కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, జనసేన నాయకుడు గంధం వెంకట్రావు, 87వ వార్డు మాజీ కార్పొరేటర్ బోండా జగన్, వార్డు నాయకులు వేగుంట శ్రీనివాసరావు, కొర్లన రమేష్ వెంకటేష్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ 75వ పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కీలక ప్రతిపాదనలు

గిరిజనాభివృద్ధి, రహదారి భద్రత, జలజీవన్ మిషన్, విద్యా అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**పార్వతీపురం మన్యం,పెన్ పవర్ ప్రతినిధి, అక్టోబర్ 8:** పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) 75వ పాలకవర్గ సమావేశంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రహదారి భద్రత, జలజీవన్ మిషన్ పనులు, విద్య, ఉపాధి కల్పన తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.రహదారుల ఇరువైపులా, ప్రమాదకర మలుపుల వద్ద విపరీతంగా పెరిగిన చెట్లు, పొదలను తొలగించేందుకు చేపడుతున్న జంగిల్ క్లియరెన్స్, ప్యాచ్ వర్క్ పనుల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా రోడ్డు భద్రత బడ్జెట్ కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న కల్వర్టులు, వంతెనలు, రహదారులపై కూడా ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధుల ద్వారా అత్యవసరంగా చేపట్టిన తాత్కాలిక పునరుద్ధరణ చర్యలను పరిశీలించి, ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.గతంలో మంజూరై ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పనులపై కూడా ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. పాత ఎస్ఆర్ రేట్లతో మంజూరై ప్రస్తుతం అమలులోకి రాని పనులను నిబంధనల ప్రకారం పునఃపరిశీలించి, అవసరమైన చోట ప్రస్తుత ఎస్ఆర్ రేట్లకు అనుగుణంగా కొత్త అంచనాలు రూపొందించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**గిరిజన మహిళలు, నిరుద్యోగులకు జీవనోపాధి అవకాశాలు పెంచాలి**

గిరిజన మహిళలు, నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పశుసంవర్ధక శాఖ ద్వారా జీవనోపాధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా పెరటి కోళ్ల పెంపకం, మేకలు, గొర్రెల పెంపకం వంటి పథకాలను అర్హులైన కుటుంబాలకు అందించి, వారికి స్థిరమైన ఆదాయ వనరులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

**జలజీవన్ మిషన్ పనులపై ఎమ్మెల్యే ఆరా**

జీవో నెం.118 కింద మంజూరైన జలజీవన్ మిషన్ పనుల పునరుద్ధరణ, పురోగతిపై ఎమ్మెల్యే విజయచంద్ర అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల్లో జలజీవన్ మిషన్ పనులను ప్రారంభించేందుకు స్పష్టమైన టైమ్‌లైన్ రూపొందించి, పనులను వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అధికారుల ప్రోటోకాల్ వ్యవహారంపై కూడా ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు ఈఈ స్థాయి అధికారి ఫోన్ చేయకూడదనే నిబంధన ఏదైనా ఉందా అని అధికారులను ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, అభివృద్ధి పనుల విషయంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులకు అందించాలని స్పష్టం చేశారు.అధికారుల తీరుపై జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా తీవ్రంగా స్పందిస్తూ, ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేసినట్లు సమావేశంలో చర్చ జరిగింది.

**విద్యార్థుల వివరాలపై ఎమ్మెల్యే అభ్యంతరం**

ఐటీడీఏ పరిధిలోని పాఠశాల విద్యార్థుల వివరాలు, డ్రాప్‌అవుట్‌లు, వలసలు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.సమావేశంలో తొలుత సమర్పించిన నివేదికలో ఐటీడీఏ పరిధిలో సుమారు 1,400 మంది విద్యార్థులను 'ట్రేసింగ్ అవుట్' లేదా నివాస ప్రాంతాల్లో లేని వారిగా పేర్కొనడంపై ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.పిల్లలు ఎక్కడికీ తప్పిపోలేదని, వారి విద్యా పరిస్థితి, కుటుంబ పరిస్థితులు, వలసల కారణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి వాస్తవ వివరాలను నమోదు చేయాలని సూచించారు. విద్యార్థుల విషయంలో 'ట్రేసింగ్' లేదా 'మిస్సింగ్' వంటి పదాలను నిర్ధారణ లేకుండా ఉపయోగించడం సరికాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రతి విద్యార్థి విద్య కొనసాగించేలా, డ్రాప్‌అవుట్‌లకు దారితీస్తున్న కారణాలను గుర్తించి పరిష్కరించేలా విద్యాశాఖ, ఐటీడీఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, రహదారి భద్రత, తాగునీరు, విద్య, ఉపాధి వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్పష్టం చేశారు.

## చింతలపూడి సెగ్మెంట్ లో స్థానిక ఎన్నికలపై కూటమి నాయకులు సమావేశం....

మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ "చిట్టిబాబు", మాజీ ఎంపీపీ "సత్యనారాయణ", మాజీ జెడ్పిటిసి "శ్రీరామ్మూర్తి"



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 8:** రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో చింతలపూడి ఎంపీటీసీ సెగ్మెంట్లో కూటమి నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, పాల్గొన్నారు. అనంతరం వారు ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వం పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేసినటువంటి అభివృద్ధి శూన్యమని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే వైసీపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ఏ విధంగా ముందుకు వెళ్లాలో పలువురికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి రామ్మూర్తి రైతు సంఘం కార్యదర్శి లోత భీమరాజు గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లయ్య, బొంకుల గడ్డయ్య మాజీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పొటుకూరి సన్యాసిరావు, మాజీ ఎంపీటీసీ కిలే బాలరాజు మాజీ కో-ఆపరేటివ్ చైర్మన్ లోత వీర్రాజు నీటి సంఘం చైర్మన్ లోతమల్లేశ్వరరావు శ్యామల వరలక్ష్మి బండిని సన్యాసిరావు వనగల స్వామి నాయుడు, యాళ్ల నాగేష్ జీ రామకృష్ణ, శ్రీరాములు దొండా ప్రసాద్, బిజెపి నాయకురాలు చింతపల్లి లీలావతి కుర్రో వెంకటేశ్వర్లు సేవల ప్రసాదు పుట్టుకూరు ప్రసాదు కుర్రు బాబురావు కాపూరి బాలయ్య మేడ సత్యనారాయణ వెనుకుల లోవరాజు మేడ దొరబాబు సిక్కుమ్ సంకురి బల్లి రాజబాబు నగరం వెంకటరావు కూడా వెంకన్న జీలుగు ప్రసాదు తో పాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అధునాతన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కార్యక్రమం విజయవంతం చేయండి



**గాజువాక :పెన్ పవర్,అక్టోబర్08** 9: 50 కోట్ల రూపాయల విఎంఆర్డి నిధులతో గొంతిన వానిపాలెం వినాయక నగర్ ఆదర్శ గ్రౌండ్ లో జరిగే స్పోర్ట్స్ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమంలో. క్రీడాకారులు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి టిడిపి పిలుపునిచ్చారు . గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎన్నికల్లో క్రీడాకారులకు ఇచ్చిన హామీ మేరకు గొంతినవారిపాలెం వినాయక నగర్ ప్రస్తుత ఆదర్శ గ్రౌండ్లో 9. కోట్ల50 లక్షల రూపాయలతో అధునాతన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కై భూమి పూజ అక్టోబర్ 10 తేదీ శనివారం ఉదయం 10 గంటలకి విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవి శ్రీ భరత్ చేతుల మీదుగా జరుగునున్నది అని టిడిపి శ్రేణులు తెలిపారు . వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణయ గోపాల్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ,డిసిసిబి చైర్మన్ జనసేన ఇన్చార్జి కోన తాతారావు , బిజెపి ఇన్చార్జ్ నరసింహారావు పాల్గొం టున్నారని , ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గాజువాక నియోజవర్గ తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త ,ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదులా కోరారు . పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు తో నిర్వహించి సమావేశం అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకుడు గాంధీ ,73వ వార్డ్ అధ్యక్షుడు సింగూర్ అనంత్ ,సీనియర్ నాయకుడు పల్లా రమణ, బీసీ సెల్ నాయకుడు దొడ్డి సత్య రావు, పోతున వెంకట్రావు, పరిటాల శ్రీనివాసు ,వెల్లూరు శివప్రసాద్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు .

# మహిళల భద్రతపై జీకేవీధిలో భారీ ర్యాలీ

✷ గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై సురేష్






**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గూడెంకొత్తవీధి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'త్రిశూల్' కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత, మత్తు పదార్థాల నివారణపై గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీసులు, ఈగల్ బృందం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీకి ఎస్సై కె. సురేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలపై వేధింపులు, నేరాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు, వారి భద్రతకు భంగం కలిగించే చర్యలను గుర్తించి పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, మంచి భవిష్యత్తుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ర్యాలీలో పోలీసులు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొని మహిళల భద్రత, మత్తు పదార్థాల నివారణపై నినాదాలు చేశారు. ఈగల్ బృందం సభ్యులు మహిళల భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, యువత బాధ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళల భద్రత, మత్తు పదార్థాల నివారణకు కట్టుబడి ఉంటామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. "మహిళల భద్రత మనందరి బాధ్యత -- గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి" అనే సందేశాన్ని ఎస్సై కె. సురేష్ యువతకు అందించారు.

## వీఐఐటీ దువ్వాడలో ఏఐ కెరీర్ రోడ్‌మ్యాప్‌పై ఎక్స్‌పర్ట్ టాక్



**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 8** దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (అటానమస్)లోని ఏఐ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏఐ కెరీర్ రోడ్‌మ్యాప్: బీటెక్ విద్యార్థి నుంచి ఇండస్ట్రీ ప్రొఫెషనల్ వరకు అనే అంశంపై ఎక్స్‌పర్ట్ టాక్ నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం2పీ ఫిన్‌టెక్‌లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ధ్రువ తారక్ కర్రి ముఖ్య వక్తగా పాల్గొని, తన ప్రొఫెషనల్ జర్నీ, ఇండస్ట్రీ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అకడమిక్ లెర్నింగ్ నుంచి ప్రొఫెషనల్ కెరీర్‌లోకి మారే క్రమంలో ఎదురయ్యే అవకాశాలు, సవాళ్లను వివరించారు. టెక్నికల్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ సామర్థ్యం, కంటిన్యూయస్ లెర్నింగ్, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఏఐ, డేటా సైన్స్ మరియు సంబంధిత టెక్నాలజీ రంగాల్లో ప్రస్తుత ఇండస్ట్రీ ట్రెండ్స్, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు ఈ ఎక్స్‌పర్ట్ టాక్ ద్వారా ఆచరణాత్మక అవగాహన కలిగింది. మారుతున్న ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమకు సరైన కెరీర్ పాత్‌ను ఎంచుకుని, అవసరమైన స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని డా. గౌరీ శంకర్ నాయక్ మరియు డా. పి. విశ్వేశ్వరరావు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్; డా. వి. మధుసూదనరావు, రెక్టర్; మరియు డా. టి. వి. మధుసూదనరావు, ఏఐ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి విభాగాన్ని అభినందించారు. విద్యార్థులను ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్, ఎక్స్‌పర్ట్ ఇంటరాక్షన్స్, ఆచరణాత్మక అవగాహన ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.

## డి.ఎర్రవరం హైస్కూల్‌లో అభయ అవగాహన.....




**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 08):** మహిళలు,బాలికల భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు డి.ఎర్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్థానిక ఎస్సై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో అభయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు,బాలికలపై వేధింపులు,నేరాలు,బాల్య వివాహాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించామని అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించే విధానం,112 అత్యవసర సేవలు పాఠశాలలోని అభయ ఫిర్యాదు పెట్టె వినియోగంపై ఆయన వివరించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా 8,9వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీసీ కిట్లు, డ్రెస్సులను అందజేయడం జరిగిందన్నారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ,దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పద్మావతి,గ్రామ పెద్దలు బెన్నయ్య నాయుడు, ఇనపసప్పల సత్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య సేవలు గ్రామస్థాయి నుండి మొదలు




**జి.మాడుగుల.పెన్ పవర్.అక్టోబర్ (8)** గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ సీఈవో జి.శ్రీను, వైద్యాధికారి రోహిత్ తెలిపారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సూచనలు అందించడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించవచ్చన్నారు.

జి.మాడుగుల మండల కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో గురువారం సంస్థకు చెందిన గ్రామ ఆరోగ్య కార్యకర్తలకు (బీహెచ్‌డబ్ల్యూ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జి.మాడుగుల, చింతపల్లి మండలాలకు చెందిన ఆరోగ్య కార్యకర్తలకు గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించే విధానం, సాధారణ అనారోగ్య సమస్యలను గుర్తించడం, ప్రాథమిక చికిత్స అందించడం, అవసరమైన సందర్భాల్లో బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను గుర్తించి ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించేలా ప్రజలకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.శ్రీను, కోఆర్డినేటర్ రాజబాబు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సంయుక్త తనిఖీలు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, అక్టోబర్ 8 :** గోపాలపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ సీఐ కె. సురేష్, ట్రాఫిక్ ఎస్ఐ ఆర్. సూరిబాబు, జీవీఎంసీ ఈఈ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)లు సంయుక్తంగా ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, రహదారి మలుపులు, ప్రమాదాలకు దారితీస్తున్న ఇతర కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించారు. రహదారుల వద్ద అవసరమైన భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన ఏర్పాట్లు, రోడ్డు పరిస్థితుల మెరుగుదల వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించారు. ప్రమాదాల నివారణకు పోలీస్, జీవీఎంసీ, రవాణా శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని, రహదారులపై అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన చర్యలను వేగవంతం చేస్తామని తెలిపారు.

# పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరతపై ఆగ్రహం

**గర్భిణీలకు బీపీ మందులూ కరువే.. రోగుల ప్రాణాలతో చెలగాటమా?**




**పాడేరు పెన్ పవర్ :అక్టోబర్ 08:** పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. ముఖ్యంగా గర్భిణీలకు అత్యవసరంగా అవసరమైన బీపీ నియంత్రణ మందులతో పాటు పలు కీలక ఔషధాలు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చే పేద, గిరిజన రోగులకు ఉచితంగా మందులు అందించాల్సి ఉండగా.. మందుల కొరత కారణంగా బయట మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణీలకు అవసరమైన మందుల విషయంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటే పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సరఫరా వ్యవస్థపై అధికారులు తక్షణమే సమీక్ష నిర్వహించి, అత్యవసర మందులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వన్యప్రాణుల రక్షించడం మన బాధ్యత
## ఎఫ్ ఆర్ వో రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**జి.మాడుగుల.పెన్ పవర్.అక్టోబర్ (8)** వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా పాలమామిడి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎఫ్ఆర్ఓ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వన్యప్రాణుల ప్రాధాన్యం, వాటి సంరక్షణ, అడవుల పరిరక్షణపై వివరించారు. వన్యప్రాణులను వేటాడటం, హాని కలిగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో డీవైఆర్ఓ అప్పారావు, ఎఫ్ఎస్ఓ బాబూరావు, ఎఫ్‌బీవో లక్ష్మీనారాయణ, సర్దార్, ఏబీవోలు దివ్య, గోవిందరాజు, విజయనగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అందక గిరిజన రైతుల ఆవేదన



**రెండేళ్లుగా ఎదురుచూస్తున్నాం.. సమస్య పరిష్కరించాలి**

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,అక్టోబర్ 8:** సీలేరు గ్రామపంచాయతీ పరిధిలోని చింతపల్లి క్యాంపు, లైకోన్‌పూర్, సింధూరుపల్లి గ్రామాలకు చెందిన అటవీ హక్కుల పట్టాలు పొందిన 20 మంది గిరిజన రైతు కుటుంబాలకు రైతు భరోసా నగదు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను స్థానిక మాజీ సర్పంచ్ పాంగి దుర్జో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రైతు కుటుంబాలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తమకు సకాలంలో రైతు భరోసా నగదు జమ అయ్యేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్లు అవుతున్నప్పటికీ తమకు రైతు భరోసా అందడం లేదని వాపోయారు. అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు పొందినప్పటికీ ప్రభుత్వ పథకం ప్రయోజనం అందక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రైతుల సమస్యలను విన్న మాజీ సర్పంచ్ పాంగి దుర్జో మాట్లాడుతూ గతంలో రైతు భరోసా నగదు అందినప్పటికీ ప్రస్తుతం అందకపోవడం బాధాకరమన్నారు. రైతుల సమస్యను గూడెంకొత్తవీధి తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులు స్పందించి అటవీ హక్కుల పట్టాలు పొందిన అర్హులైన గిరిజన రైతు కుటుంబాలకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# వైసీపీకి షాక్: గంటా సమక్షంలో 200 మంది టీడీపీలో చేరిక



**ఆనందపురం, పెన్ పవర్ అక్టోబర్ 8: ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఆనందపురం మండలంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. శొంట్యాం గ్రామానికి చెందిన కోరుకొండ ప్రసాద్ నాయకత్వంలో 200 మందికి పైగా వైసీపీ కార్యకర్తలు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం జెండాలు కప్పుకున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పసుపు కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు టీడీపీ, జనసేన పార్టీలలో చేరడానికి పోటీ పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కూటమి చేతుల్లోనే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయం నమోదు చేయబోతున్నామన్నారు. వైసీపీ రాజకీయ భవిష్యత్ అంధకారం కానుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, అచ్చిబాబు, రాంబాబు, మదపాటి శ్రీను, ఎర్ర రాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి వెంకటాపురం యువత భారీగా చేరికలు

**ధవళ గోపాల్ ఆధ్వర్యంలో 100 మంది యువత పార్టీలో చేరిక**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, అక్టోబర్ 8 :** జనసేన పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై విశాఖపట్నం 72వ వార్డు వెంకటాపురం ప్రాంతానికి చెందిన యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు. ధవళ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 100 మంది యువత జనసేన పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కర రావు నూతనంగా పార్టీలో చేరిన యువతకు పార్టీ కండువాలు వేసి సాదరంగా జనసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ధవళ గోపాల్ మాట్లాడుతూ వెంకటాపురం ప్రాంతంలో జనసేన పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, యువత పార్టీలో చేరడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపర కోటేశ్వరరావు, ధవళ మోహన్, గొంతిన నాగరాజు, ఈవీ రమణ, కొటాన నరేష్, కంపర రమణ, అట్టా శంకర్, నాగ వరప్రసాద్, ధవళ మారయ్య, గొంతిన శ్రీను, ఇల్లపు సురేష్, మనోహర్, నాగల చిన్న, సీరపు రెడ్డి, బలిజి అప్పలనాయుడు, కరణం కన్నారావు తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వెంకటాపురంలో జరిగిన ఈ భారీ చేరికలతో జనసేన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# క్షయ నిర్మూలనకు సమష్టి భాగస్వామ్యం అవసరం




జీకేవీధిలో క్షయ నిర్మూలన భారత్ అభియాన్--3.0 కార్యక్రమానికి శ్రీకారం

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:**క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన క్షయ నిర్మూలన భారత్ అభియాన్--3.0లో భాగంగా ఆరోగ్య సమన్వయ బృందం కార్యక్రమాన్ని గూడెంకొత్తవీధిలో మెడికల్ ఆఫీసర్ డా. రుషశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డా. రుషశ్రీ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలన కేవలం వైద్య, ఆరోగ్య శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లా పరిపాలన, వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే క్షయరహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు.

**క్షయ బాధితులకు పోషకాహారం అందించాలి:**

క్షయవ్యాధి చికిత్స పొందుతున్న వారికి పోషకాహారం ఎంతో అవసరమని డా. రుషశ్రీ తెలిపారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు వచ్చి క్షయ బాధితులకు పోషకాహారం, అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. సాధ్యమైనంత వరకు ఆరు నెలలపాటు బాధితులకు పోషకాహార సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**మండల స్థాయిలో సమన్వయ వ్యవస్థ:**

ప్రతి మండలంలో ఒక మొదటి తరగతి అధికారిని సమన్వయ అధికారిగా నియమించడంతో పాటు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా క్షయ నిర్మూలన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించవచ్చని వివరించారు.

**క్షయ నిర్మూలనలో యువత కీలక పాత్ర:**

జాతీయ విద్యార్థి దళం, జాతీయ సేవా పథకం, మై భారత్ స్వచ్ఛంద సేవకులు క్షయ నిర్మూలన సందేశాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లాలని డా. రుషశ్రీ సూచించారు. క్షయవ్యాధి లక్షణాలను గుర్తించడం, అనుమానితులను పరీక్షలకు తీసుకురావడం, చికిత్సపై అవగాహన కల్పించడం, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.క్షయవ్యాధి లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారు వైద్యుల సూచనల మేరకు చికిత్సను పూర్తిగా తీసుకోవాలని తెలిపారు.క్షయ నిర్మూలన భారత్ అభియాన్--3.0ను ఒక కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని డా. రుషశ్రీ పిలుపునిచ్చారు. జిల్లా పరిపాలన, వైద్య ఆరోగ్య శాఖ, వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సమష్టి భాగస్వామ్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లాను క్షయరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు."క్షయరహిత గ్రామం--క్షయరహిత మండలం--క్షయరహిత జిల్లా--క్షయరహిత భారత్" అనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, జాతీయ విద్యార్థి దళం, జాతీయ సేవా పథకం, మై భారత్ స్వచ్ఛంద సేవకులు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వైజ్ఞానిక యాత్రలో విద్యార్థులు



**ఆనందపురం. పెన్ పవర్ అక్టోబర్,08:** ఆనందపురం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విద్యా వైజ్ఞానిక యాత్ర ఉల్లాసభరితంగా సాగింది. పీఎం శ్రీ పాఠశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విజ్ఞానం, శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాలని విశాఖ జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ డా. జె. చంద్రశేఖరరావు, ఏఎంవో జి. శ్రీదేవి సూచించారు.పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ముడసల శ్రీను, వైస్ ఛైర్మన్ రమాదేవి, ప్రముఖ దాత కొట్యాడ సత్యమూర్తి, ప్రధానోపాధ్యాయుడు కె. కామేశ్వరరావుతో కలిసి వారు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. సుమారు 500 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విశాఖపట్నంలోని ప్రముఖ వైజ్ఞానిక ప్రదేశాలను సందర్శించారు.

యాత్రలో భాగంగా టీ-యూ 142 విమానం, యూహెచ్-3హెచ్ హెలికాప్టర్, సీ హారియర్ ప్రదర్శనశాల, కురుసుర జలాంతర్గామిలను విద్యార్థులు సందర్శించారు. ఆయా యంత్రాల నిర్మాణం, పనితీరు, భారతదేశానికి అందించిన సేవలను ఉపాధ్యాయులు వివరించగా విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు.

ఇలాంటి వైజ్ఞానిక యాత్రలతో సైన్స్‌పై ఆసక్తి పెరిగిందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలనే ప్రేరణ కలిగిందని విద్యార్థులు తెలిపారు. యాత్రకు అవకాశం కల్పించిన ప్రభుత్వం, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువుల సంరక్షణపై రైతులకు అవగాహన..

నూతిబంధలో పశువైద్య శిబిరం




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:**గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని నూతిబంధ గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో మేకలు వ్యాధులతో బాధపడుతున్నట్లు మాజీ ఉపసర్పంచ్ సోమేష్ కుమార్ సమాచారం అందించడంతో రింతాడ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణ, ఏబులం వెటర్నరీ అసిస్టెంట్ శశికుమార్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పశువులు, మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించారు. పశువులకు వచ్చే వివిధ వ్యాధులు, వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.పశువులు, మేకలు పెంచుకుంటున్న రైతులు అనుకోని నష్టాల నుంచి ఆర్థిక భరోసా పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువుకు రూ.198, మేకకు రూ.28 చెల్లించి బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తు పశువులు మృతి చెందిన సందర్భంలో బీమా పథకం రైతులకు ఆర్థికంగా కొంత భరోసా కల్పిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సోమ్మెల సోములమ్మతో పాటు పలువురు రైతులు పాల్గొని తమ పశువులకు వైద్య సేవలు పొందారు.

## పార్టీని వీడారన్న ప్రచారంపై వైఎస్సార్‌సీపీ నాయకుల ఖండన.



**ఆనందపురం ,పెన్ పవర్ అక్టోబర్ 8** :సొంటియం పంచాయతీలో వైఎస్సార్‌సీపీకి చెందిన 200 కుటుంబాలు పార్టీని వీడి టీడీపీలో చేరినట్లు జరుగుతున్న ప్రచారాన్ని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు. వాస్తవానికి వైఎస్సార్‌సీపీ నుంచి నలుగురు మాత్రమే పార్టీని వీడారని, ఇతరులకు టీడీపీ కండువాలు కప్పి పెద్ద సంఖ్యలో పార్టీ మారినట్లు ప్రచారం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఈ ప్రచారంపై స్పందించిన వైఎస్సార్‌సీపీ నాయకులు లెంక రాంబాబు, పల్ల రమణ, కె.వి. రమణారావు, రౌతు శ్రీను, గవర ఈశ్వర్‌రావు, కోరాడ గిరిరాజు, జి. రవి, జి. అప్పారావు, ప్రసాద్ రాము, ఎస్. ఆనంద్, కె. అప్పలరాజు, జి. రాంబాబు మాట్లాడుతూ.. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేయడం సరికాదన్నారు.పార్టీ మారిన వారి సంఖ్యపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని, తప్పుడు ప్రచారానికి స్వస్తి పలకాలని వారు కోరారు. సొంటియం పంచాయతీలో వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో ఆదరణ కొనసాగుతోందని నాయకులు తెలిపారు.

## వైయస్సార్సీపి 16వ వార్డులో అత్యవసర సమావేశం - కార్పొరేటర్ అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సమన్వయకర్త మొల్లి అప్పారావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు పెడాడ రమణికుమారి దిశానిర్దేశం**

**విశాఖ తూర్పు, పెన్ పవర్, అక్టోబర్ 7:**16వ వార్డులో వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు,తూర్పు నియోజకవర్గ పరిశీలకురాలు పెడాడ రమణికుమారి, పాల్గొన్నారు స్థానిక ఎన్నికలు పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండాలని,కార్పొరేటర్ అభ్యర్థిగా పార్టీ ఎవరిని నిర్ణయించినా అందరూ సమిష్టిగా కష్టపడి పని చేసి 16వ వార్డులో పార్టీ జెండా ఎగరవేయాలని దిశానిర్దేశం చేసి,కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు.

గురువారం 16వ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి



అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వరరావు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యాల సాగరిక,ప్రసంగి వాసు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మిగులు విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ




**ఆనందపురం, పెన్ పవర్ అక్టోబర్ 8** :విద్యుత్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను మిగులు విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన పీఎం సూర్యఘర్ సేవా సేతు అభియాన్‌లో ఆయన పాల్గొన్నారు.

ప్రజలను సౌర విద్యుత్ ఉద్యమంలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. నెట్ జీరో లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాలపై సౌర పలకలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో అతిపెద్ద అసెంబ్లీ నియోజకవర్గమైన భీమిలిని సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వినియోగించుకుని ప్రతి కుటుంబం తమ ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

తక్కువ సరఫరా నష్టాలతో ఈపీడీసీఎల్ దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఒకటిగా నిలిచిందని గంటా ప్రశంసించారు. కార్యక్రమానికి ముందు సౌర విద్యుత్‌కు సంబంధించిన స్టాళ్లను సందర్శించి, సేవా సేతు అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఎస్ఈ సింహాద్రి నాయుడు, ఈఈ పోలాకి శ్రీనివాస్, ఏడీఈలు రాజశేఖర్, కిరణ్‌కుమార్, సాయి సుధాకర్‌తో పాటు కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తాత్రాజు అప్పారావు, సుభాష్ చంద్రబోస్, బి.ఆర్.బి. నాయుడు, కసిరెడ్డి దామోదరరావు, బమ్మిడి ఉమ, పాంద్రంగి అప్పలరాజు, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి 100 కుటుంబాలు చేరిక.

**జియ్యమ్మవలస అక్టోబర్ 08 పెన్ పవర్.**మండలంలో బిత్రపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు గురువారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,000కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ,గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ,అరకు పార్లమెంట్



ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు,మండల కన్వీనర్ జోగి భుంజగరావు,లంక గోపాలం,టీడీపీ నాయకులు,కార్యకర్తలు, బిత్రపాడు గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీలేరు రేషన్ డిపోల్లో తహశీల్దార్ తనిఖీలు

✷ నిత్యావసర సరుకుల నిల్వల్లో తేడాలు గుర్తింపు




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:** సీలేరులోని రెండు రేషన్ పంపిణీ కేంద్రాల్లో నిత్యావసర సరుకుల నిల్వలు, రికార్డులను గూడెంకొత్తవీధి తహశీల్దార్ హెచ్.అన్నాజీరావు గురువారం తనిఖీ చేశారు. సీలేరులోని 0313071, 0313036 నంబర్ల రేషన్ పంపిణీ కేంద్రాలను ఆయన పరిశీలించారు.తనిఖీల సందర్భంగా 0313036 నంబర్ రేషన్ పంపిణీ కేంద్రంలో రికార్డుల్లో నమోదైన సరుకుల లెక్కలకు, వాస్తవ నిల్వలకు మధ్య తేడాలు ఉన్నట్లు గుర్తించారు. సరుకుల నిల్వలు, పంపిణీ వివరాలు, రికార్డులను తహశీల్దార్ పరిశీలించారు.ఈ తేడాలకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదికను జిల్లా జాయింట్ కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తహశీల్దార్ అన్నాజీరావు తెలిపారు. నివేదిక ఆధారంగా బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.తనిఖీల సమయంలో ఆర్ఐ బాలమజ్జి రేషన్ పంపిణీదారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల భవనన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం. పెన్ పవర్.అక్టోబర్ 08,**సమిష్టి కృషితోనే ఆనందపురంలో డిగ్రీ కాలేజీ భవన నిర్మాణం సాధ్యపడిందని, నాణ్యతతో రాజీ పడకుండా ఏడాది సమయంలోనే పూర్తి చేసుకోగలిగామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. డిగ్రీ కాలేజీ భవనాన్ని గురువారం ప్రారంభించిన అనంతరం కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కాలేజీ చుట్టూ రక్షణ గోడ, ఫర్నిచర్ ఏర్పాటు చెయ్యడానికి కృషి చేస్తానన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు నేర్పి భావి భారతానికి మంచి పౌరులను అందించాలని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో చేరుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ శ్రీవాణి మాట్లాడుతూ పీఎం ఉషా నిధులు వెనక్కి వెళ్లిపోయే స్థితిలో గంటా శ్రీనివాసరావు జోక్యం చేసుకుని 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇప్పించి భవనాన్ని నిలబెట్టారని, ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్ కు అండగా నిలిచారని తెలియజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, మహంతి శివాజీ తాత్రాజు అప్పారావు, మీసాల సత్యనారాయణ, బి.ఆర్.బి. నాయుడు, కసిరెడ్డి దామోదరరావు, గంటా నూకరాజు, బమ్మిడి ఉమ, డి.ఎ.ఎన్. రాజు, బోని ప్రసాద్, రామరాజు, ఎర్ర రాజు, ఎల్ వి. రమణ, శ్రీను, గరే సదానంద, కాకర రమణ, నాగోతి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రవి కిరణ్ ను పరామర్శించిన డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు

✷ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన అసోసియేట్ ప్రొఫెసర్



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, అక్టోబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితుడు దుమంతి రవికిరణ్‌కు కేజీహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్ర వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా. పసుపులేటి లక్ష్మణరావు తెలిపారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవికిరణ్ విశాఖపట్నంలోని కేజీహెచ్ సూపర్ స్పెషాలిటీ వార్డులో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న డా. పసుపులేటి లక్ష్మణరావు గురువారం ఆసుపత్రికి వెళ్లి రవికిరణ్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. బాధితుడిని పరామర్శించి, ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.రవికిరణ్‌కు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సను నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు.

# విశాఖలో వాయు కాలుష్యంపై ఏపీపీసీబీ కొరడా

**నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలకు రూ.16.32 కోట్ల పర్యావరణ పరిహారం**

**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 08 :** విశాఖపట్నం నగరంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించి ప్రజలకు మెరుగైన వాయు నా ణ్యతను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఏపీపీసీబీ పర్యవేక్షణను మరింత ముమ్మరం చేసింది. పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత వాయు నాణ్యత ప్రమాణాలు, కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటిం చేలా చర్యలు చేపడుతోంది.2025 డిసెంబరు లో విశాఖ నగరంలో వాయు కాలుష్య స్థాయి లు పెరగడంతో కొన్ని పరిశ్రమల నుంచి వెలువ డుతున్న పొగ, ఉద్గారాలు గాలి నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు ఏపీపీసీబీ గుర్తించింది. దీంతో నిర్దేశిత ఉద్గార ప్రమాణాల ను కచ్చితంగా పాటించాలని, కాలుష్య నియం త్రణ పరికరాలను సమర్థవంతంగా నిర్వహిం చాలని పరిశ్రమలకు ఆదేశాలు జారీ చేసింది.

**టాస్క్‌ఫోర్స్ తనిఖీలు**

వాయు కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా 2026 జనవరిలో ఏపీపీసీబీ టాస్క్‌ఫోర్స్ బృం దాలు పలు పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించా యి. ఈ సందర్భంగా వాయు నాణ్యత ప్రమా ణాల అమలులో లోపాలను గుర్తించి, సంబంధి త పరిశ్రమలకు నోటీసులు జారీ చేశారు. కాలు ష్య నియంత్రణకు అవసరమైన చర్యలను తక్ష ణమే చేపట్టాలని ఆదేశించారు.అయినప్పటికీ వరుస పర్యవేక్షణ, తనిఖీలు, నోటీసుల జారీ తర్వాత కూడా నగరంలో వాయు కాలుష్య పరిస్థితిలో ఆశించిన స్థాయిలో మెరుగుదల కనిపించకపోవడంతో ఏపీపీసీబీ మరింత కఠినంగా వ్యవహరించింది. కొన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలు, కాలుష్య నియంత్రణ ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించి,



నిబం ధనల ప్రకారం పర్యావరణ పరిహారం విధించిం ది.విశాఖపట్నం పరిధిలోని కొన్ని పరిశ్రమలపై మొత్తం రూ.16.32 కోట్లు పర్యావరణ పరిహా రం విధిస్తూ ఏపీపీసీబీ ఆదేశాలు జారీ చేసింది.

**ప్రజలూ బాధ్యతగా వ్యవహరించాలి**

వాయు కాలుష్య నియంత్రణలో పరిశ్రమలతో పాటు ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని ఏపీపీసీబీ ఛైర్మన్ డా. పి. కృష్ణ య్య కోరారు. వ్యక్తిగత వాహనాల వినియోగా న్ని సాధ్యమైనంత వరకు తగ్గించి ప్రజా రవా ణాను వినియోగించాలని, వాహనాలకు క్రమం తప్పకుండా పొల్యూషన్ చెక్ చేయించాలని సూచించారు.రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ఆకులు, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను పడేయడం, కాల్చడం చేయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చూడాలని, నిర్మాణ పనులు, ఇసు క, మట్టి రవాణా సమయంలో దుమ్ము వ్యాప్తి చెందకుండా లారీలను టార్పాలిన్‌తో పూర్తిగా కప్పాలని సూచించారు.

**8 మాన్యువల్ స్టేషన్లు,3 రియల్‌టైమ్ స్టేషన్లు**

విశాఖ నగర పరిధిలో గాలి నాణ్యతను పర్య వేక్షించేందుకు ప్రస్తుతం 8 మాన్యువల్ స్టేషన్లు ఉన్నాయని ఛైర్మన్ తెలిపారు. రియల్‌టైమ్‌లో గాలి నాణ్యతను పర్యవేక్షించేందుకు మూడు "నిరంతర పరిసర గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు" ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అదనంగా నవంబరు నాటికి 5 ఐఓటీ సెన్సార్ ఆధారిత గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించా రు.విశాఖపట్నంలో వాయు నాణ్యతను మెరు గుపరచడం, కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావ రణాన్ని పరిరక్షించడం కోసం పరిశ్రమలు, స్థానిక సంస్థలు, సంబంధిత శాఖలు సమన్వయంతో నిరంతరం పనిచేయాలని ఏపీపీసీబీ ఛైర్మన్ డా. పి. కృష్ణయ్య కోరారు.

## ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కషాయాలు తయారీ.




**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 08 పెన్ పవర్..** మండలం లోని,వాడజంగి,గోయిపాక గ్రామాలలో ఎఫ్.ఎమ్.టీ కే.విన్నారావ్ ఆధ్వర్యంలో గురువారం నాడు రైతులతో సామూహిక జిల్లేడు కషాయం తయారు చేశారు.ఈ సందర్భంగా మిన్నారావు మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెరిగి,దిగుబడులు తగ్గడం వలన రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని,వీటన్నిటికి పరిష్కారం సహజ వనరులును ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం చేయడం ఉత్తమని చూచించారు.ఒక లీటరు జిల్లేడు కషాయం,పది లీటర్ల నీటిలో కలిపి పిచికారి అన్ని రకాల పంటలపై చేసినచో దాసరి పురుగులు,నామాల పురుగులు,రసం పీల్చే దోమలు,ఎర్రగొంగలి పురుగులను మరియు చెద పురుగులను ఇలా అనేక రకాల పురుగులను ఈ కసాయలు వాడడం వలన నిర్మూలన చేయవచ్చు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రోజామణి,కే.దామన్న,బి.రాముడు,బి.మాదిరి,టి.తిరుపతి.కే రాజారావు, రైతులు,పాల్గొన్నారు.

## వివిఎస్ఎస్ షేర్ అమౌంట్ ఇవ్వాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 8;** వన సంరక్షణ సమితి లో అందరితో కలిసి పనిచేసాము కానీ కొంతమంది మాత్రమే షేర్ అమౌంట్ పంచుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము పనిచేసాము మాకు కూడా డబ్బులు పంచండి అని అధికారులను వేడుకుంటున్నారు. కనకాపురం వన సంరక్షణ సమితి లో 2008 సంవత్సరంలో జామాయిల్ మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ సమితిలో మొత్తం 186 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. అప్పటినుండి మొక్కలను సంరక్షించుకుంటూ అందరితోపాటు మేము కూడా భాగస్వామిలుగా పని చేశామని తెలిపారు. 20 23 సంవత్సరంలో జామాయిల్ కటింగ్ చేయడం జరిగింది. అప్పుడు కూడా మా పేర్లు ఉన్నాయని అన్నారు. వి ఎస్ ఎస్ షేర్ అమౌంట్ 46 లక్షల రూపాయలు రావడం జరిగింది. అయితే మా 20 పేర్లు తీసివేసి వారు డబ్బులు పంచుకున్నారు. గత మూడు రోజులుగా అడగగా మీ కుల పెద్దలకు ఇవ్వడం జరిగింది వారిని అడగండి అని అన్నారు. కుల పెద్దలను అడగగా మీ డబ్బులు మాకు ఇవ్వలేదు అని సమాధానం చెప్పడంతో అయోమయంలో పడ్డారు. అధికారులు, నాయకులతో కలిసి మాకు అన్యాయం చేశారని ఆరోపిస్తున్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం రేంజ్ కార్యాలయానికి వెళ్లి అధికారులను అడుగుతామని అన్నారు. సోమవారం ఏలూరు పిజిఆర్ఎస్ లో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కిళ్ళ రాంబాబు, వెంకటేశ్వరి, కొండయ్య, శివ పార్వతి, లక్ష్మి, దేవర్ల వెంకటేశ్వరరావు, లక్ష్మి, సాయి, కృష్ణ, పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు



దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన పాలకొండ డీఎస్పీ ఎం. రాంబాబు

**కురుపాం. అక్టోబర్ 08 10 పెన్ పవర్.** మండలంలో స్థానిక కురుపాం రవాడరోడ్ జంక్షన్ వద్ద ఉన్న దుర్గాదేవి ఆలయంలో నిర్వహించనున్న నవరాత్రి--దసరా ఉత్సవాల ఏర్పాట్లను పాలకొండ డీఎస్పీ ఎం.రాంబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాతూ, ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని.ముఖ్యంగా భక్తుల రద్దీ నియంత్రణ,ట్రాఫిక్ నిర్వహణ,పార్కింగ్,భద్రతా చర్యలు మరియు బందోబస్తు ఏర్పాట్లపై కమిటీ సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు.దసరా రోజున నేరేడువలస జంక్షన్ వద్ద మాలతమ్మ గుడి పరిసర ప్రాంతంలో నిర్వహించనున్న ఉత్సవాల ఏర్పాట్లను కూడా డీఎస్పీ ఎం. రాంబాబు పరిశీలించారు.ఉత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట సీఐ బి.హరి,కురుపాం ఎస్సై పి.నారాయణరావు, డీఎస్పీతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.

## కూటమి అభ్యరుల గెలుపుకు కృషి చేద్దాం



- మండల కూటమి నాయకులు సమిష్టిగా పనిచేసే అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి.
- బీజేపీ రాష్ట్ర మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 08.** గ్రామాలు అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలని, బీజేపీ రాష్ట్ర మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు ముంచంగిపుట్టు మండలం కూటమి నాయకులు పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. మాకవరం పంచాయతీ, మేథ గ్రామంలో బీజేపీ అధ్యర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు పాల్గొని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు వస్తుందని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏటా రూ 20 వేల ఆర్థిక సహాయం అందిస్తుందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్లను 4 వేలకు పెంచిందనీ, అలాగే దివ్యాంగులకు రూ 6వేలకు పూర్తి వైకల్యం ఉన్నవారికి 10 వేల చొప్పున పెన్షన్ అందిస్తుందని, మెగా డీఎస్సీ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం తొలి సంతకంతోనే భారీ డీఎస్సీ నోటిఫికేషన్‌కు ఆమోదం తెలిపి ఉద్యోగాలు 16 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. మహిళలకు 'స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని, ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని స్థానిక కూటమి నాయకులను గెలిపిస్తే గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతుందని అయన అన్నారు. కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగస్వామి, జనసేన మండల అధ్యక్షులు రేయ్యాల శ్రవణ్ కుమార్, టీడీపీ మండల కార్యదర్శి కె జాగత్రాయ్, బిజెపి మండల కార్యదర్శి రేయ్యాల భూషణ్, జనసేన కార్యదర్శి జీ సతీష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్ని, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, ఐటీడీపి అధ్యక్షులు మండి మనోజ్ కుమార్, కూటమి నాయకులు ఏ రామకృష్ణ, కె కామరాజు, బి సీతారాం, వి ప్రసాద్. కె నర్సుమూర్తి, బి జయరాం, ఏ చలం, కె చంద్రశేఖర్, కె గణపతి, వి సాధురం, వి రమేష్, బి సోనాదోర్, ఏ రాజేశ్వరి, కె ఈశరమ్మ, బి డాళ్లు, కె కొముదోయ్, బి నిర్మల, కె కాసులమ్మ, ఏ దానుర్జయ్, కె కొమ్ము. విత్రినాథ్, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలవరం కాలవలో ఒక వ్యక్తి మృతదేహం లభ్యం.



**గోకవరం పెన్ పవర్ అక్టోబర్ 08:** –గోకవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతదేహం కోరుకొండ మండలం కనుపూరు గాడాల సమీపంలో ఉన్న పోలవరం కాలువలో గురువారం ఉదయం లభించింది. మృతుడిని గోకవరం మండలం వెదురుపాక పంచాయతీకి చెందిన బొట్టా మధుబాబుగా గుర్తించారు.ఇతనికి సంబంధించి గోకవరం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. కోరుకొండ మండలం గాదరాడ, కనుమూరు గ్రామాల మధ్య కాలువలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న గోకవరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు పోస్టుమార్టం అనంతరం తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## జగనన్నకు రుణపడి ఉంటాం - మాజీ జెడ్పీ చైర్పర్సన్

- మాజీ సీఎం జగన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలుపుకు సమిష్టిగా కృషి చేస్తాం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 08.** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికు జీవితాంతం రుణపడి ఉంటామని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. సుభద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు వారు వెల్లడించారు. తాము జీవితాంతం జగన్ రుణపడి ఉంటామన్నారు. వైసీపీ బలోపేతానికి, పార్టీని అధికారంలో తీసుకురావడానికి జగన్మోహన్ రెడ్డినీ సీఎం చేసే వరకు శక్తి వంచన లేకుండా పని చేస్తామని తెలిపారు. తాను ఎవరో తెలియకపోయినా తనకు జడ్పీ చైర్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన బాధ్యతలను శక్తివంతంగా నిర్వర్తించానని భావిస్తున్నట్లుగా ఆమే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా అంతా ఐక్యంగా పని చేస్తామని అన్నారు. కాగా వైసిపి అధినేత జగన్ ఐదేళ్ల కాలంలో అత్యంత విశ్వసనీయతతో ప్రజాసేవలో అత్యంత పారదర్శకంగా సేవలందించారని సుభద్రను ప్రశంసించారు. నీతివంతమైన పాలన అందించేందుకు నిరంతరం కృషి చేశారని, ఇటువంటి నాయకుల నాయకత్వం వైసీపీకి అవసరమని జగన్ అన్నట్లు సుభద్ర పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిను కలిసిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, గొల్లోరి సన్యాసిరావు, వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఉన్నారు.

## పేద కుటుంబాలకు రూ.8.60 లక్షల

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 08 :** అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహా యాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. గురువారం ఉదయం 11:30 గంటలకు విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయంలో ఈ కార్యక్ర మం జరిగింది.దక్షిణ నియోజకవర్గానికి చెందిన వివిధ వార్డుల లబ్ధిదారులు చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసు కోగా, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, విశాఖ జనసేన పార్టీ నగర అధ్య క్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా 29వ వార్డుకు చెందిన విజయలక్ష్మికి రూ.68,018, 32వ వార్డుకు చెందిన బొద్దన చిన్నమ్మకు రూ.14, 262, 34వ వార్డుకు చెందిన వాసుపల్లి ఎల్లాజీకి రూ.88,872, 35వ వార్డుకు చెందిన పిల్లా గేయ నికి రూ.43,698, కందుల రమణమ్మకు రూ.5 8,776, 36వ వార్డుకు చెందిన కుందేటి సుధాక ర్‌కు రూ.82,413, గోలగాని సురేష్‌కు రూ.64 ,418, 37వ వార్డుకు చెందిన ఖాదర్ మంగమ్మ కు రూ.40,000, 39వ వార్డుకు చెందిన తీక్కడ మణికంఠకు రూ.68,995 చొప్పున చెక్కులు అందజేశారు.అదేవిధంగా వివిధ వార్డులకు చెందిన వేమనమండ వెంకట సోమరాజుకు రూ.50,900, నాగరాజు చంద్రకళకు, రూ.62, 896, పేదిరెడ్ల అప్పారావుకు రూ.57,834, లోక్కొజు అనిల్ కుమార్‌కు రూ.53,971, తంగు డు సత్యనారాయణకు రూ.65,255, చెల్ల లక్షము నాయుడుకు రూ.40,000 చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

మొత్తంగా 15 మంది లబ్ధిదారులకు రూ.8,6 0,308 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి శివప్రసాద్ రెడ్డి, ఆయా వార్డుల అధ్యక్షులు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ ప్రక్కన నిలిపి ఉంచిన వ్యాన్‌ను ఢీకొన్న బైక్



**ఆనందపురం, పెన్ పవర్ అక్టోబర్ 8** :ఆనందపురం మండలం గుడిలోవ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పెందుర్తికి చెందిన బ్రహ్మమూర్తి (23) భోగాపురం విమానాశ్రయంలో రన్‌వే క్లీనర్‌గా పనిచేస్తున్నాడు.విధులు ముగించుకుని బైక్‌పై పెందుర్తిలోని ఇంటికి వెళ్తుండగా గుడిలోవ సమీపంలోని హైవేపై ఎలాంటి హెచ్చరికలు, సిగ్నల్స్ లేకుండా నిలిపి ఉంచిన వ్యాన్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో బ్రహ్మమూర్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హైవే మొబైల్ ద్వారా సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని సంఘివలస ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.బాధితుడి తండ్రి బొందల పరదేశి (49) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఎర్రంనాయుడు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తును ఎస్ఐ పి. శివ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన తీరుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com